4) ఋణగ్రహీత(లు)/ సహహామీదారు(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు) : 1) మెస్సర్స్ శివ స్టోన్స్ ఐయస్‌సి, మేనేజింగ్ పార్టనర్ : శ్రీ మేదరమెట్ల శివన్నారాయణ, 37-1-406(4ఎ), భాగ్యనగర్ 2వ లైను, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఎ.పి - 523001, **2. తనఖాదారు(లు)/ హామీదారు(లు) : 1) శ్రీ మేదరమెట్ల శివన్నారాయణ, తండ్రి : సత్యం,** 37-1-406(4ఎ), భాగ్యనగర్ 2వ లైను, ఆర్.టి.ఒ. ఆఫీసు దగ్గర, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఎ.పి - 523001, **2. శ్రీమతి మేదరమెట్ల మంజువాణి, భర్త : శ్రీ మేదరమెట్ల శివన్నారాయణ,** 37-1-406(4ఎ), భాగ్యనగర్ 2వ లైను, ఆర్.టి.ఒ. ఆఫీసు దగ్గర, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఎ.పి - 523001, **3. శ్రీమతి మేదరమెట్ల సుజాత, భర్త : సత్యం,** 37-1-406(4ఎ), భాగ్యనగర్ 2వ లైను, ఆర్.టి.ఒ. ఆఫీసు దగ్గర, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఎ.పి - 523001, **4. శ్రీమతి మానుకొండ సుధీర, భర్త : మానుకొండ సుధాకర రావు,** హెచ్. బ్లాక్ 304, నాగార్జున రెసిడెన్సి-1, ఎన్‌సిసి అర్బన్, గచ్చిబౌలి, సెరిలింగంపల్లి, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ - 500019, **5. శ్రీమతి ఆనంది శక్తివేల్, భర్త : శక్తివేల్ చిన్నయాన్,** ప్లాట్ నెం.70, ప్లాట్ జి-2, పూజా హోమ్స్, ఫెస్టివల్ పార్క్ దగ్గర, కళ్యాణ్ నగర్, ఫేజ్-3, హైదరాబాద్, తెలంగాణ - 500018.
బకాయి మొత్తము : ది.30-04-2021 నాటికి రూ.25,60,59,174.54 పై. **(అక్షరాల ఇరవై ఐదు కోట్ల అరవై లక్షల యాభై తొమ్మిది వేల నూట డెబ్బై నాలుగు రూపాయలు మరియు యాభై నాలుగు పైసలు మాత్రము)** మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : అస్తి నెం.2 : ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్, సంతనూతలపాడు సబ్ రిజిస్ట్రేషన్, పేర్నమిట్ట గ్రామపంచాయతీ ఏరియా, పేర్నమిట్ట గ్రామము పట్టా నెం.3139, సర్వే నెం.238/1 నందు మొత్తం ఎ.16.94 సెంట్ల విస్తీర్ణముగల భూమిలో **1) శ్రీ మేదరమెట్ల శివన్నారాయణ, తండ్రి : సత్యం మరియు 2) శ్రీమతి ఆనంది శక్తివేల్, భర్త : శక్తివేల్ చిన్నయాన్**కి చెందిన (అస్తి యజమానులు) (సంతనూతలపాడు యస్ఆర్ఓలోని రిజిష్టర్ దస్తావేజు నెం.3434/2010) ఎ.2.00 సెంట్లు విస్తీర్ణము గల రెసిడెన్షియల్ భాళీభూమికి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు** : శ్రీ శింగవరపు అంజనేయులుకు అమ్మిన భూమి, **పడమర** : శ్రీ మాదల శేషయ్య మొ॥ వారికి అమ్మిన భూమి, **ఉత్తరం** : సర్వే నెం.232 లోని భూమి, **దక్షిణం : శ్రీ** గంగినేని భక్తవత్సల రాజశేఖర్‌కు అమ్మిన భూమి.

రిజర్వు ధర : రూ.2,64,61,000/- ధరావత్తు రిజర్వు ధరలో 10% : రూ.26,46,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.2,65,000/-

అస్తి నెం.3 : ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్, ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్, ఒంగోలు మండలం, ఒంగోలు మునిసిపాలిటీ, ముక్తినూతలపాడు గ్రామంలోని శ్రీ మేదరమెట్ల శివన్నారాయణ, తండ్రి: సత్యం(అస్తి యొక్క యజమాని)కి చెందిన మొత్తం 4368.40 చ॥గ॥ల విస్తీర్ణములోని ఫ్యాక్టరీ భూమి మరియు ఎసిసి రూఫ్ షెడ్లుకు చెందిన రెండు ఐటమ్‌లకు సంబంధించిన యావదాస్తి. **ఐటమ్ నెం.1:** ముక్తినూతలపాడు గ్రామం పట్టా నెం.147, సర్వే నెం.255/1ఎ నందు మొత్తం ఎ.1.00¼ సెంట్ల భూమిలో తూర్పువైపు భాగము 448 చ॥గ॥లు (ఒంగోలు ఎస్ఆర్ఓ, దస్తావేజు నెం.4627/2004) స్థలముకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు** : ఎమ్.శివన్నారాయణ యొక్క అస్తి, **పడమర** : ఎమ్.సత్యం యొక్క అస్తి, **ఉత్తరం** : బందారు వెంకటేశ్వర్లు యొక్క అస్తి, **దక్షిణం** : సూదనగుంట్ల హనుమంతరావు మరియు వగైరాల యొక్క భూమి. **ఐటమ్ నెం.2:** ముక్తినూతలపాడు గ్రామం పట్టా నెం.215, సర్వే నెం.255/2ఎ నందు మొత్తం ఎ.1.18 సెంట్ల భూమిలో ఎ.0.81 సెంట్లు లేదా 3920.40 చ॥గ॥ల (ఒంగోలు ఎస్ఆర్ఓ, దస్తావేజు నెం.5317/1981) స్థలముకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు** : ఎన్ఎస్‌పి కాలువ, **పడమర** : ఎమ్.శివనారాయణ యొక్క భూమి, **ఉత్తరం** : మాదిగ ప్రజల రోడ్డు, **దక్షిణం** : సూదనగుంట హనుమంతరావు మరియు వగైరాల యొక్క భూమి.

రిజర్వు ధర : రూ.3,59,44,000/- ధరావత్తు రిజర్వు ధరలో 10% : రూ.35,94,400/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.3,60,000/-

అస్తి నెం.4 : [illegible] ... స్థలము, **ఉత్తరం** : ఎమ్.సత్య నారాయణ యొక్క అస్తి, **దక్షిణం** : పి.మల్లిఖార్జున స్వామి యొక్క స్థలం కొంతమేర మరియు వి.అనంతకోటి సూర్య ప్రకాశరావు యొక్క ఇల్లు కొంతమేర.

రిజర్వు ధర : రూ.3,27,11,000/- ధరావత్తు రిజర్వు ధరలో 10% : రూ.32,71,100/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.3,28,000/-

అస్తి నెం.5 : మల్కాజ్‌గిరి జిల్లా, మేడ్చల్, ప్రగతి నగర్ గ్రామ పంచాయతి, బాచుపల్లి గ్రామం మరియు మండలం, బ్లాక్ నెం.173, సర్వే నెం.లు 151(పి), 152 నుండి 155లలోని ఇంటి నెం.8-187 వద్దగల **శ్రీ మేదరమెట్ల శివనారాయణ, తండ్రి : సత్యం**కి చెందిన (కుత్బుల్లాపూర్ యస్ఆర్ఓలోని రిజిష్టర్ దస్తావేజు నెం.15117/2018) 733 చ॥గ॥ల విస్తీర్ణముగల ప్లాట్ నెం.లు 14/భాగం, 15, 16/భాగం మరియు 17లలోని మొత్తం బిల్టప్ ఏరియా 7754 చ॥అ॥లు (G.F-3180 Sq.Ft + F.F -3180 Sq.Ft+ S.F-1394 Sq.Ft) రెసిడెన్షియల్ భూమి మరియు అందులోని గ్రౌండ్ + 2 అంతస్థులు గల భవనమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు** : ప్లాట్ నెం.18, **పడమర** : ప్లాట్ నెం.14/భాగం, **ఉత్తరం** : 30 అ.ల వెడల్పు గల రోడ్డు, **దక్షిణం** : ప్లాట్ నెం.లు 6,7,8 & 9.

రిజర్వు ధర : రూ.5,01,98,000/- ధరావత్తు రిజర్వు ధరలో 10% : రూ.50,19,800/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.5,02,000/-

అస్తి నెం.6 : ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్, అద్దంకి సబ్ రిజిస్ట్రేషన్, త్రోవగుంట గ్రామ పంచాయతి, త్రోవగుంట గ్రామం, సర్వే నెం.343/7లో ఎ.0.22సెంట్లు, సర్వే నెం.343/8లో ఎ.0.22సెంట్లు, సర్వే నెం.343/9లో ఎ.0.48సెంట్లు, సర్వే నెం.343/10లో ఎ.0.32సెంట్లు, సర్వే నెం.343/11లో ఎ.0.32సెంట్లు, సర్వే నెం.343/12లో ఎ.0.32సెంట్లు, సర్వే నెం.343/13లో ఎ.0.34సెంట్లు, సర్వే నెం.344/3లో ఎ.0.16సెంట్లు, సర్వే నెం.344/4లో ఎ.0.61సెంట్లు, మొత్తం ఎ.2.99 సెంట్లు, నివాస భాళీ స్థలము **శ్రీమతి మేదరమెట్ల సుజాత, భర్త: సత్యం (అస్తి యొక్క యజమాని)**కు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు** : సర్వే నెం.లు 344 & 345లోని స్థలము, **పడమర** : సర్వే నెం.342 లోని స్థలము, **ఉత్తరం** : రోడ్డు, **దక్షిణం** : సర్వే నెం.372 లోని స్థలము.**పైన పేర్కొన్న షెడ్యూలు అస్తి క్రింది అంశాల నుండి తీసుకొనబడినది.**
ఐటమ్ నెం.1ఎ: త్రోవగుంట గ్రామ సర్వే నెం.372 లోని ఎ.0.25 సెంట్ల విస్తీర్ణము మరియు సర్వే నెం.344 లోని ఎ.0.48 సెంట్ల విస్తీర్ణము మొత్తం కలిపి ఎ.0.73 సెంట్ల విస్తీర్ణము నందలి భూమికి సంబంధించిన యావదాస్తి(ఒంగోలు ఎస్ఆర్ఓ, దస్తావేజు నెం.3950/1982). **దీనికి హద్దులు : తూర్పు** : ధరఖాస్తుదారుని భూమి, **పడమర** : బందారు సుబ్బయ్య వగైరాల యొక్క భూమి, **ఉత్తరం** : ధరఖాస్తుదారుని భూమి, **దక్షిణం** : మందువ సుబ్బయ్య యొక్క భూమి.
ఐటమ్ నెం.1బి: త్రోవగుంట గ్రామ సర్వే నెం.343 లోని ఎ.0.19 సెంట్ల విస్తీర్ణము భూమికి సంబంధించిన యావదాస్తి(ఒంగోలు ఎస్ఆర్ఓ, దస్తావేజు నెం.3950/1982). **దీనికి హద్దులు : తూర్పు** : డొంక, **పడమర** : ధరఖాస్తుదారుని భూమి, **ఉత్తరం** : గవర్నమెంట్ భూమి, **దక్షిణం** : డొంక వగైరాలు.
ఐటమ్ నెం.1సి: త్రోవగుంట గ్రామ సర్వే నెం.343 లోని ఎ.0.38 సెంట్ల విస్తీర్ణము భూమికి సంబంధించిన యావదాస్తి(ఒంగోలు ఎస్ఆర్ఓ, దస్తావేజు నెం.3950/1982). **దీనికి హద్దులు : తూర్పు** : పట్నం వెంకట సుబ్బయ్య వగైరాల యొక్క భూమి, **పడమర** : ధరఖాస్తుదారుని భూమి, **ఉత్తరం** : ధరఖాస్తుదారుని భూమి, **దక్షిణం** : ధరఖాస్తుదారుని భూమి.
ఐటమ్ నెం.2ఎ: త్రోవగుంట గ్రామ సర్వే నెం.344 లోని ఎ.0.57 సెంట్ల విస్తీర్ణము భూమికి సంబంధించిన యావదాస్తి(ఒంగోలు ఎస్ఆర్ఓ, దస్తావేజు నెం.3951/1982). **దీనికి హద్దులు : తూర్పు** : ధరఖాస్తుదారుని భూమి, **పడమర** : మేదరమెట్ల సత్యం యొక్క భూమి, **ఉత్తరం** : గవర్నమెంట్ భూమి, **దక్షిణం** : ధరఖాస్తుదారుని భూమి.
ఐటమ్ నెం.2బి: త్రోవగుంట గ్రామ సర్వే నెం.343 లోని ఎ.0.19 సెంట్ల విస్తీర్ణము భూమికి సంబంధించిన యావదాస్తి(ఒంగోలు ఎస్ఆర్ఓ, దస్తావేజు నెం.3951/1982). **దీనికి హద్దులు : తూర్పు** : ధరఖాస్తుదారుని భూమి, **పడమర** : ధరఖాస్తుదారుని భూమి, **ఉత్తరం** : గవర్నమెంట్ భూమి, **దక్షిణం** : ధరఖాస్తుదారుని భూమి.
ఐటమ్ నెం.2సి: త్రోవగుంట గ్రామ సర్వే నెం.343 లోని ఎ.0.38 సెంట్ల విస్తీర్ణము భూమికి సంబంధించిన యావదాస్తి(ఒంగోలు ఎస్ఆర్ఓ, దస్తావేజు నెం.3951/1982). **దీనికి హద్దులు : తూర్పు** : ధరఖాస్తుదారుని భూమి, **పడమర** : ధరఖాస్తుదారుని భూమి, **ఉత్తరం** : ధరఖాస్తుదారుని భూమి, **దక్షిణం** : ధరఖాస్తుదారుని భూమి.
ఐటమ్ నెం.3ఎ: త్రోవగుంట గ్రామ సర్వే నెం.343 లోని ఎ.0.40 సెంట్ల విస్తీర్ణము భూమికి సంబంధించిన యావదాస్తి(ఒంగోలు ఎస్ఆర్ఓ, దస్తావేజు నెం.3952/1982). **దీనికి హద్దులు : తూర్పు** : ధరఖాస్తుదారుని భూమి, **పడమర** : ధరఖాస్తుదారుని భూమి, **ఉత్తరం** : గవర్నమెంట్ భూమి, **దక్షిణం** : ధరఖాస్తుదారుని భూమి.
ఐటమ్ నెం.3బి: త్రోవగుంట గ్రామ సర్వే నెం.343 లోని ఎ.0.38 సెంట్ల విస్తీర్ణము మరియు సర్వే నెం.372 లోని ఎ.0.70 సెంట్ల విస్తీర్ణము మొత్తం కలిపి ఎ.1.08 సెంట్ల విస్తీర్ణము నందలి భూమికి సంబంధించిన యావదాస్తి(ఒంగోలు ఎస్ఆర్ఓ, దస్తావేజు నెం.3952/1982). **దీనికి హద్దులు : తూర్పు** : ధరఖాస్తుదారుని భూమి, **పడమర** : ధరఖాస్తుదారుని భూమి, **ఉత్తరం** : ధరఖాస్తుదారుని భూమి, **దక్షిణం** : నాగార్జునసాగర్ భూమి.
ఐటమ్ నెం.4ఎ: త్రోవగుంట గ్రామ సర్వే నెం.343 లోని ఎ.0.38 సెంట్ల విస్తీర్ణము భూమికి సంబంధించిన యావదాస్తి(ఒంగోలు ఎస్ఆర్ఓ, దస్తావేజు నెం.3949/1982). **దీనికి హద్దులు : తూర్పు** : ధరఖాస్తుదారుని భూమి, **పడమర** : ధరఖాస్తుదారుని భూమి, **ఉత్తరం** : ధరఖాస్తుదారుని భూమి, **దక్షిణం** :ధరఖాస్తుదారుని భూమి.
ఐటమ్ నెం.4బి: త్రోవగుంట గ్రామ సర్వే నెం.372 లోని ఎ.0.22 సెంట్ల విస్తీర్ణము భూమికి సంబంధించిన యావదాస్తి(ఒంగోలు ఎస్ఆర్ఓ, దస్తావేజు నెం.3949/1982). **దీనికి హద్దులు : తూర్పు** : పట్నం వెంకట సుబ్బయ్య యొక్క భూమి, **పడమర** : ధరఖాస్తుదారుని భూమి, **ఉత్తరం** : ధరఖాస్తుదారుని భూమి, **దక్షిణం** : నాగార్జున సాగర్ కాలువ.
గమనిక: పైన పేర్కొన్న వాటిలో, **తహసిల్దారు ప్రొసీడింగ్స్ ప్రకారము, ఒంగోలులో తేది.13.06.2018 నాటి ఆర్‌సి.ఎ/443/2018 సర్వే నెం.372 శ్రీమతి మేదరమెట్ల సుజాత పేరుతో పరివర్తన చెందలేదు. ఒంగోలులోని మండల సర్వేయర్ ఇచ్చిన రఫ్ స్కెచ్ ప్రకారము, పైన తెలిపిన విధంగా సర్వే నెం.లు డివిజన్లుగా విభజించబడ్డాయి. పై విషయాలను పరిశీలించిన తరువాత,ఋణగ్రహీత యొక్క ఎ.2.99 సెంట్ల భూమిపై లోను తీసుకోబడినది మరియు అదే భూమి ఒంగోలు ఎస్ఆర్ఓలోని రిజిష్టర్ దస్తావేజు నెం.2902/2020 ప్రకారం బ్యాంక్‌కు తనఖాచేయబడినది.**

రిజర్వు ధర : రూ.,98,00,000/- ధరావత్తు రిజర్వు ధరలో 10% : రూ.9,80,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.98,000/-

అస్తి నెం.7 : ప్లాంట్ & మిషనరీ (అనగా 4 గ్యాంగ్ సా మిషన్‌లు-గ్యాస్‌పరి మెసోర్టి, 2 పెళ్ళిగని మోనో వైర్, 4 ఆటిటి క్రేన్స్-జియాకోమిన్, 1 ఆర్‌సంతి లైన్ పాలిషింగ్ మిషన్, 1 మోనో వైర్ లోకల్ మేక్, 1 డబుల్ గిర్డర్ గ్యాంట్రి క్రేన్- జియాకోమిన్, 2 ఎడ్జ్ కట్టింగ్ మెషిన్స్, 1 స్టీల్ కట్టడం, 1 ఎలక్ట్రికల్ ట్రాన్స్‌ఫార్మర్, 1 డీజి సెట్-600కెవిఎ మరియు మిస్క్ మిషనరీ)

రిజర్వు ధర : రూ.,1,70,00,000/- ధరావత్తు రిజర్వు ధరలో 10% : రూ.17,00,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,70,000/-

5) ఋణగ్రహీత(లు) : 1) మెస్సర్స్ ధనలక్ష్మి ఎక్స్‌పోర్ట్స్, యజమాని : శ్రీ దాట్ల దానరెడ్డి, డో.నెం.37-1-406/5, మొదటి అంతస్తు, భాగ్యనగర్ 2వ లైను, ఒంగోలు, ఎ.పి - 523001. **2) శ్రీ దాట్ల దానరెడ్డి, తండ్రి : శ్రీ గురవారెడ్డి,** 5-49ఎ, మెయిన్‌రోడ్డు, దాట్లవారిపాలెం, తిలార్లపల్లె, గుంటూరు జిల్లా, ఎ.పి-522660, **2) తనఖాదారు(లు) : 1) శ్రీ మేదరమెట్ల శివనారాయణ, తండ్రి : సత్యం,** 37-1-406(4ఎ), భాగ్యనగర్ 2వ లైను, ఆర్‌టిఓ ఆఫీస్ దగ్గర, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఎ.పి - 523001, **2) శ్రీమతి మేదరమెట్ల సుజాత, భర్త : సత్యం,** 37-1-406(4ఎ), భాగ్యనగర్ 2వ లైను, ఆర్‌టిఓ ఆఫీస్ దగ్గర, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఎ.పి - 523001, **3) హామీదారులు/ సహ-పూచీదారులు : 1) శ్రీ మేదరమెట్ల శివనారాయణ, తండ్రి : సత్యం,** 37-1-406(4ఎ), భాగ్యనగర్ 2వ లైను, ఆర్‌టిఓ ఆఫీస్ దగ్గర, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఎ.పి - 523001, **2) శ్రీమతి మేదరమెట్ల సుజాత, భర్త : సత్యం,** 37-1-406(4ఎ), భాగ్యనగర్ 2వ లైను, ఆర్‌టిఓ ఆఫీస్ దగ్గర, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఎ.పి - 523001.
బకాయి మొత్తము : ది.30-11-2021 నాటికి **రూ.2,66,57,809/- (అక్షరాల రెండు కోట్ల అరవైఆరు లక్షల యాభై ఏడు వేల ఎనిమిది వందల తొమ్మిది మాత్రము)** మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.**అస్తి నెం. 1** : ప్రకాశం జిల్లా, ఒంగోలు ఉమ్మడి సబ్ రిజిస్ట్రేషన్, ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, ముక్తినూతలపాడు గ్రామ సర్వే నెం.255/1ఎ వద్దగల శ్రీ మేదరమెట్ల శివనారాయణ, తండ్రి : సత్యం (అస్తి యజమాని) (ఒంగోలు ఎస్ఆర్ఓలోని రిజిష్టర్డు దస్తావేజు నెం.2284/2019)కి చెందిన మొత్తం ఎ.1.00¼ సెంట్ల విస్తీర్ణములోని ఎ.0.45 ¼ సెంట్లు లేదా 2202.2 చ॥గ॥ల విస్తీర్ణము గల క్రింద పేర్కొనబడిన 5 ఐటమ్‌లలోని ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **ఐటమ్ నెం. 1** : ముక్తినూతలపాడు గ్రామ సర్వే నెం.255/1ఎలోని మొత్తం ఎ.1.00 ¼ సెంట్ల విస్తీర్ణములోని ఉత్తరం వైపున గల భాగం ఎ.0-09.1 సెంట్లు లేదా 440.44 చ॥గ॥ల విస్తీర్ణము గల స్థలం. **దీనికి హద్దులు : తూర్పు : మేదరమెట్ల శివనారాయణ యొక్క భూమి, పడమర : బి-షెడ్యూలు ప్రకారం ఐటమ్ నెం.2 లోని స్థలం, ఉత్తరం : బందారు వెంకటేశ్వర్లు యొక్క అస్తి, దక్షిణం :** ఎ-షెడ్యూలు ప్రకారం మేదరమెట్ల సుజాతకి చెందిన స్థలం. **ఐటమ్ నెం. 2** : ముక్తినూతలపాడు గ్రామ సర్వే నెం.255/1ఎలోని మొత్తం ఎ.1.00 ¼ సెంట్ల విస్తీర్ణములోని ఉత్తరం వైపున గల భాగం ఎ.0-09.1 సెంట్లు లేదా 440.44 చ॥గ॥ల విస్తీర్ణము గల స్థలం. **దీనికి హద్దులు : తూర్పు : బి-షెడ్యూలు ప్రకారం ఐటమ్ నెం.1లోని స్థలం, పడమర : బి-షెడ్యూలు ప్రకారం ఐటమ్ నెం.3 లోని స్థలం, ఉత్తరం : బందారు వెంకటేశ్వర్లు యొక్క అస్తి, దక్షిణం : ఎ-షెడ్యూలు ప్రకారం మేదరమెట్ల సుజాతకి చెందిన స్థలం. ఐటమ్ నెం. 3** : ముక్తినూతలపాడు గ్రామ సర్వే నెం.255/1ఎలోని మొత్తం ఎ.1.00 ¼ సెంట్ల విస్తీర్ణములోని ఉత్తరం వైపున గల భాగం ఎ.0-09.1 సెంట్లు లేదా 440.44 చ॥గ॥ల విస్తీర్ణము గల స్థలం. **దీనికి హద్దులు : తూర్పు : బి-షెడ్యూలు ప్రకారం ఐటమ్ నెం.2లోని స్థలం, పడమర : బి-షెడ్యూలు ప్రకారం ఐటమ్ నెం.4 లోని స్థలం, ఉత్తరం : బందారు వెంకటేశ్వర్లు యొక్క అస్తి,** దక్షిణం : **ఎ-షెడ్యూలు ప్రకారం మేదరమెట్ల సుజాతకి చెందిన స్థలం. ఐటమ్ నెం. 4** : ముక్తినూతలపాడు గ్రామ సర్వే నెం.255/1ఎలోని మొత్తం ఎ.1.00 ¼ సెంట్ల విస్తీర్ణములోని ఉత్తరం వైపున గల భాగం ఎ.0-09.1 సెంట్లు లేదా 440.44 చ॥గ॥ల విస్తీర్ణము గల స్థలం. **దీనికి హద్దులు : తూర్పు : బి-షెడ్యూలు ప్రకారం ఐటమ్ నెం.3లోని స్థలం, పడమర : బి-షెడ్యూలు ప్రకారం ఐటమ్ నెం.5 లోని స్థలం, ఉత్తరం : బందారు వెంకటేశ్వర్లు యొక్క అస్తి, దక్షిణం : ఎ-షెడ్యూలు ప్రకారం మేదరమెట్ల సుజాతకి చెందిన స్థలం. ఐటమ్ నెం. 5** : ముక్తినూతలపాడు గ్రామ సర్వే నెం.255/1ఎలోని మొత్తం ఎ.1.00 ¼ సెంట్ల విస్తీర్ణములోని ఉత్తరం వైపున గల భాగం ఎ.0-09.1 సెంట్లు లేదా 440.44 చ॥గ॥ల విస్తీర్ణము గల స్థలం. **దీనికి హద్దులు : తూర్పు : బి-షెడ్యూలు ప్రకారం ఐటమ్ నెం.4లోని స్థలం, పడమర : రోడ్డు, ఉత్తరం : బందారు వెంకటేశ్వర్లు యొక్క అస్తి, దక్షిణం : ఎ-షెడ్యూలు ప్రకారం మేదరమెట్ల సుజాతకి చెందిన స్థలం.**
అస్తి నెం. 2 : ప్రకాశం జిల్లా, ఒంగోలు ఉమ్మడి సబ్ రిజిస్ట్రేషన్, ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, ముక్తినూతలపాడు గ్రామ సర్వే నెం.255/1ఎ వద్దగల శ్రీమతి మేదరమెట్ల సుజాత, భర్త : సత్యం (అస్తి యజమాని) (ఒంగోలు ఎస్ఆర్ఓలోని రిజిష్టర్డు దస్తావేజు నెం.2284/2019)కి చెందిన మొత్తం ఎ.1.00 ¼ సెంట్ల విస్తీర్ణములోని ఎ.0.45 ½ సెంట్లు లేదా 2202.2 చ॥గ॥ల విస్తీర్ణము గల క్రింద పేర్కొనబడిన 5 ఐటమ్‌లలోని ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **ఐటమ్ నెం. 1** : ముక్తినూతలపాడు గ్రామ సర్వే నెం.255/1ఎలోని మొత్తం ఎ.1.00 ¼ సెంట్ల విస్తీర్ణములోని దక్షిణం వైపున గల భాగం ఎ.0-09.1 సెంట్లు లేదా 440.44 చ॥గ॥ల విస్తీర్ణము గల స్థలం. **దీనికి హద్దులు : తూర్పు : మేదరమెట్ల శివనారాయణ యొక్క భూమి,** పడమర : ఎ-షెడ్యూలు ప్రకారం ఐటమ్ నెం.2 లోని స్థలం, ఉత్తరం : బి-షెడ్యూలు ప్రకారం మేదరమెట్ల శివనారాయణకి చెందిన స్థలం, దక్షిణం : సూదనగుంట హనుమంతరావు మొ॥ యొక్క భూమి. **ఐటమ్ నెం. 2** : ముక్తినూతలపాడు గ్రామ సర్వే నెం.255/1ఎలోని మొత్తం ఎ.1.00 ¼ సెంట్ల విస్తీర్ణములోని దక్షిణం వైపున గల భాగం ఎ.0-09.1 సెంట్లు లేదా 440.44 చ॥గ॥ల విస్తీర్ణము గల స్థలం. **దీనికి హద్దులు : తూర్పు** : ఎ-షెడ్యూలు ప్రకారం ఐటమ్ నెం.1 లోని స్థలం,, పడమర : ఎ-షెడ్యూలు ప్రకారం ఐటమ్ నెం.3 లోని స్థలం, ఉత్తరం : బి-షెడ్యూలు ప్రకారం మేదరమెట్ల శివనారాయణకి చెందిన స్థలం, దక్షిణం : సూదనగుంట హనుమంతరావు మొ॥ యొక్క భూమి. **ఐటమ్ నెం. 3** : ముక్తినూతలపాడు గ్రామ సర్వే నెం.255/1ఎలోని మొత్తం ఎ.1.00 ¼ సెంట్ల విస్తీర్ణములోని దక్షిణం వైపున గల భాగం ఎ.0-09.1 సెంట్లు లేదా 440.44 చ॥గ॥ల విస్తీర్ణము గల స్థలం. **దీనికి హద్దులు : తూర్పు** : ఎ-షెడ్యూలు ప్రకారం ఐటమ్ నెం.2 లోని స్థలం,, పడమర : ఎ-షెడ్యూలు ప్రకారం ఐటమ్ నెం.4 లోని స్థలం, ఉత్తరం : బి-షెడ్యూలు ప్రకారం మేదరమెట్ల శివనారాయణకి చెందిన స్థలం, దక్షిణం : సూదనగుంట హనుమంతరావు మొ॥ యొక్క భూమి. **ఐటమ్ నెం. 4** : ముక్తినూతలపాడు గ్రామ సర్వే నెం.255/1ఎలోని మొత్తం ఎ.1.00 ¼ సెంట్ల విస్తీర్ణములోని దక్షిణం వైపున గల భాగం ఎ.0-09.1 సెంట్లు లేదా 440.44 చ॥గ॥ల విస్తీర్ణము గల స్థలం. **దీనికి హద్దులు : తూర్పు** : ఎ-షెడ్యూలు ప్రకారం ఐటమ్ నెం.3 లోని స్థలం,, పడమర : ఎ-షెడ్యూలు ప్రకారం ఐటమ్ నెం.5 లోని స్థలం, ఉత్తరం : బి-షెడ్యూలు ప్రకారం మేదరమెట్ల శివనారాయణకి చెందిన స్థలం, దక్షిణం : సూదనగుంట హనుమంతరావు మొ॥ యొక్క భూమి. **ఐటమ్ నెం.5** : ముక్తినూతలపాడు గ్రామ సర్వే నెం.255/1ఎలోని మొత్తం ఎ.1.00 ¼ సెంట్ల విస్తీర్ణములోని దక్షిణం వైపున గల భాగం ఎ.0-09.1 సెంట్లు లేదా 440.44 చ॥గ॥ల విస్తీర్ణము గల స్థలం. **దీనికి హద్దులు : తూర్పు** : ఎ-షెడ్యూలు ప్రకారం ఐటమ్ నెం.4 లోని స్థలం, పడమర : రోడ్డు, ఉత్తరం : బి-షెడ్యూలు ప్రకారం మేదరమెట్ల శివనారాయణకి చెందిన స్థలం, దక్షిణం : సూదనగుంట హనుమంతరావు మొ॥ యొక్క భూమి.
(గమనిక : పైన తెలిపిన రెండు అస్తులు కలుపుకొని ఒకే అస్తిగా వేలము నిర్వహించబడును).

రిజర్వు ధర : రూ.6,48,000/- ధరావత్తు ధరావత్తు రిజర్వు ధరలో 10% : రూ.4,70,47,500/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 20,000/-

టంగుటూరు-2 బ్రాంచ్ బ్రాంచ్ మేనేజర్ పేరు : శ్రీ డి. సురేష్‌కుమార్ సంప్రదించవలసిన ఫోన్ నెం.9440037514

6) ఋణగ్రహీత(లు)/ సహపూచీదారు(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు) : 1) శ్రీ తానికొండ శ్రీనివాసరావు, తండ్రి : శ్రీ తానికొండ కోటయ్య, డి.నెం.1-113, రామాలయం గుడి దగ్గర, కాకుటూరివారిపాలెం గ్రామము, టంగుటూరు మండలం- 523274, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్, **2) శ్రీమతి తానికొండ సంధ్య, భర్త : తానికొండ శ్రీనివాసరావు,** డి.నెం.1-113, రామాలయం గుడి దగ్గర, కాకుటూరివారిపాలెం గ్రామము, టంగుటూరు మండలం- 523274, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్, **3) శ్రీ నలదల రామారావు, తండ్రి :** వెంచురామయ్య, డి.నెం.2-117ఎ, చిరికూరపాడు, జరుగుమల్లి మండలం-523271, ప్రకాశం జిల్లా,
బకాయి మొత్తము : ది.31-05-2022 నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.21,54,212/- (అక్షరాల ఇరవైఒక్క లక్షల యాభైనాలుగు వేల రెండు వందల పన్నెండు రూపాయలు మాత్రము)** మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు
అస్తి వివరములు: అస్తి నెం. 1 : ప్రకాశం జిల్లా, కొత్తపట్నం మండలం, అల్లూరు గ్రామము మరియు పంచాయతీ, ఒంగోలు టౌన్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో దక్షిణం వైపు ఏరియా కొప్పోలు నుండి కొత్తపట్నం బస్‌రోడ్ గల అల్లూరు గ్రామము లోని సర్వే నెం.109/1, 110/1, 110/2, 110/3 మరియు 111/2, శ్రీ నక్షత్ర లేఅవుట్ వెంచర్, ప్లాట్ నెం.192 మరియు 193 లోని శ్రీ తానికొండ శ్రీనివాసరావు, తండ్రి : శ్రీ తానికొండ కోటయ్యకు చెందిన 320 చ॥గ॥ల విస్తీర్ణముగల భాళీ రెసిడెన్షియల్ స్థలమునకు సంబంధించి న్యాయసమ్మతంగా తనఖాపుంచబడిన టైటిల్ డీడ్స్‌కు సంబంధించి యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు** : 30 అ॥ల వెడల్పు గల రోడ్డు, **దక్షిణం** : ప్లాట్ నెం.194, **పడమర** : ప్లాట్ నెం.188 & 189, **ఉత్తరం** : ప్లాట్ నెం.191.

రిజర్వు ధర : రూ.6,48,000/- ధరావత్తు ధరావత్తు రిజర్వు ధరలో 10%: రూ.4,70,47,500/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 20,000/-

అస్తి నెం. 2 : ప్రకాశం జిల్లా, టంగుటూరు మండలం, కాకుటూరివారిపాలెం (గ్రామము మరియు పంచాయతీ), రామాలయం వీధికి తూర్పు వైపు నుండి రామాలయం గుడికి దగ్గరలో, గ్రామకంఠం సర్వే నెం.521/2, డోర్ నెం.1-113 నందు శ్రీ తానికొండ శ్రీనివాసరావు, తండ్రి : శ్రీ తానికొండ కోటయ్యకు చెందిన 52.00 చ॥గ॥ల విస్తీర్ణముగల రెసిడెన్షియల్ భూమి మరియు అందులో నిర్మించిన గ్రౌండ్ మరియు 1వ అంతస్థులు గల సగం వాటా రెసిడెన్షియల్ బిల్డింగ్‌కు సంబంధించి న్యాయసమ్మతంగా తనఖాపుంచబడిన టైటిల్ డీడ్స్‌కు సంబంధించి యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు** : కోడెల జాలమ్మ యొక్క స్థలము, **దక్షిణం** : తానికొండ వెంకట శేషయ్య ఇంటి యొక్క ఉమ్మడి గోడ, **పడమర** : గల్లీ, **ఉత్తరం** : కొమ్మినేని చలమయ్యకు చెందిన అస్తి.

రిజర్వు ధర : రూ.6,50,000/- ధరావత్తు ధరావత్తు రిజర్వు ధరలో 10%: రూ.65,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 20,000/-

7) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/ హామీదారు(లు)/ సహ-పూచీదారు(లు) : 1) శ్రీ కనపర్తి అంజిరెడ్డి, తండ్రి : కనపర్తి కృష్ణా రెడ్డి, తూమాడు గ్రామము, జరుగుమల్లి మండలం, ప్రకాశం జిల్లా - 523279, **2) శ్రీమతి కనపర్తి సీతారావమ్మ, భర్త : కనపర్తి అంజిరెడ్డి,** తూమాడు గ్రామము, జరుగుమల్లి మండలం, ప్రకాశం జిల్లా - 523279, **3) శ్రీ కనపర్తి శ్రీనివాసరెడ్డి, తండ్రి : కనపర్తి అంజిరెడ్డి,** తూమాడు గ్రామము, జరుగుమల్లి మండలం, ప్రకాశం జిల్లా - 523279, **4) శ్రీ కనపర్తి రవిచంద్రారెడ్డి, తండ్రి : కనపర్తి అంజిరెడ్డి,** తూమాడు గ్రామము, జరుగుమల్లి మండలం, ప్రకాశం జిల్లా - 523279, **5) శ్రీ కనపర్తి సాగరరెడ్డి, తండ్రి : కనపర్తి అంజిరెడ్డి,** తూమాడు గ్రామము, జరుగుమల్లి మండలం, ప్రకాశం జిల్లా - 523279
బకాయి మొత్తము : ది.31-03-2021 నాటికి **రూ.33,12,935.83 పై. (అక్షరాల ముప్పైమూడు లక్షల పన్నెండు వేల తొమ్మిది వందల ముప్పైఐదు రూపాయలు మరియు ఎనభైమూడు పైసలు మాత్రము)** మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ఐటమ్ నెం.1: ప్రకాశం జిల్లా, జరుగుమల్లి మండలం, తూమాడు గ్రామములో సర్వే నెం.51 నందు ఎ.0.40 సెంట్లు లేదా 1936 చ॥గ॥లు లేదా 1626 చ॥మీ॥ల విస్తీర్ణము అందులో నిర్మించిన 5000 చ॥అ॥ల విస్తీర్ణముగల ఎసిసి గోడౌన్, 300 చ॥అ॥ల విస్తీర్ణముగల ఆర్‌సిసి ఆఫీస్ రూమ్, 300 చ॥అ॥ల విస్తీర్ణముగల ఆర్‌సిసి 1వ అంతస్థు ఆఫీస్ రూమ్ **శ్రీ కనపర్తి అంజిరెడ్డి, తండ్రి : కనపర్తి కృష్ణా రెడ్డికి** చెందిన గ్రౌండ్ మరియు 1వ అంతస్థు లోని ఎసిసి గోడౌన్ మరియు ఆర్‌సిసి ఆఫీస్ రూమ్‌కు సంబంధించి న్యాయసమ్మతంగా తనఖాపుంచబడిన అస్తి. **దీనికి హద్దులు : తూర్పు** : కుందా బ్రహ్మారెడ్డి యొక్క భూమి, **దక్షిణం** : కొండెపి రోడ్, **పడమర** : డొంక రోడ్, **ఉత్తరం** : కనపర్తి శివారెడ్డి మరియు షెడ్యూలు-బి.
ఐటమ్ నెం.2: ప్రకాశం జిల్లా, జరుగుమల్లి మండలం, తూమాడు గ్రామములో సర్వే నెం.51 నందు 320 చ॥గ॥లు లేదా 1268.8 చ॥మీ॥ల విస్తీర్ణము అందులో నిర్మించిన 1620 చ॥అ॥ల విస్తీర్ణముగల ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్, 1620 చ॥అ॥ల విస్తీర్ణముగల ఆర్‌సిసి 1వ అంతస్థు శ్రీ కనపర్తి అంజిరెడ్డి, తండ్రి : కనపర్తి కృష్ణా రెడ్డికి చెందిన గ్రౌండ్ మరియు 1వ అంతస్థు గల ఆర్‌సిసి రెసిడెన్షియల్ బిల్డింగ్‌కు సంబంధించి న్యాయసమ్మతంగా తనఖాపుంచబడిన అస్తి. **దీనికి హద్దులు : తూర్పు** : కనపర్తి అంజిరెడ్డి యొక్క భూమి, **దక్షిణం** : కొండెపి రోడ్, **పడమర** : కాశిరెడ్డి వెంకటరెడ్డి యొక్క అస్తి, **ఉత్తరం** : కాశిరెడ్డి నాగిరెడ్డి యొక్క అస్తి.

రిజర్వు ధర : రూ.56,15,000/- ధరావత్తు ధరావత్తు రిజర్వు ధరలో 10%: రూ.5,61,500/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 57,000/-

8) ఋణగ్రహీత(లు)/ సహపూచీదారు(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు) : 1) మెస్సర్స్ వేదా డైరీ ఫామ్, యజమాని : ఉప్పలపాటి వెంకటేశ్వర్లు, తండ్రి : నరసయ్య, సర్వే నెం.157, కె. బిట్రగుంట గ్రామము, జరుగుమల్లి మండలం-523101, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్, **2) ఉప్పలపాటి వెంకటేశ్వర్లు చనిపోవుటచేత చట్టభద్ధమైన వారసులు : I) ఉప్పలపాటి సీతారావమ్మ, భర్త : వెంకటేశ్వర్లు,** కె. బిట్రగుంట గ్రామము, జరుగుమల్లి మండలం, ప్రకాశం జిల్లా-523101, **II) ఉప్పలపాటి సుధారాణి, భర్త : సురేష్‌బాబు,** కె. బిట్రగుంట గ్రామము, జరుగుమల్లి మండలం, ప్రకాశం జిల్లా-523101, **III) పూనాటి రేష్మ, కేరాఫ్ : పి. శ్రీరామమూర్తి,** ఐ/1/2282/5, ప్లాట్ నెం.సి-3, రెయిన్‌బో ప్యారడైజ్, కరుణేశ్వర్ నగర్, న్యూ జెవర్గి రోడ్, ఏటిసి గుల్బర్గా, అఫ్జల్‌పూర్ సబ్ డిస్ట్రిక్ట్, కలబురగి జిల్లా, కర్నాటక రాష్ట్రం-585102, **IV) ఉప్పలపాటి హర్షిత చౌదరి, తండ్రి : సురేష్ బాబు,** కె. బిట్రగుంట గ్రామము, జరుగుమల్లి మండలం, ప్రకాశం జిల్లా-523101, **V) ఉప్పలపాటి రాహుల్ చౌదరి, తండ్రి : ఉప్పలపాటి సురేష్‌బాబు,** కె. బిట్రగుంట గ్రామము, జరుగుమల్లి మండలం-523271, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్, **3) శ్రీ ఉప్పలపాటి రామయ్య, తండ్రి :** నరసయ్య, డి.నెం.3-12, కె. బిట్రగుంట గ్రామము, జరుగుమల్లి మండలం-523271, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్.
బకాయి మొత్తము : ది.31-05-2022 నాటికి **రూ.17,90,085/- (అక్షరాల పదిహేడు లక్షల తొంభై వేల ఎనభైఐదు రూపాయలు మాత్రము)** మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ప్రకాశం జిల్లా, జరుగుమల్లి మండలం, కె. బిట్రగుంట గ్రామము, హెచ్‌పి పెట్రోలు బంక్ ఎదురు, సర్వే నెం.157 నందు శ్రీ ఉప్పలపాటి వెంకటేశ్వర్లు, తండ్రి : నరసయ్యకు చెందిన ఎ.0.69 సెంట్లు లేదా 3338.40 చ॥గ॥ల విస్తీర్ణముగల ఏరియాలో నిర్మించిన (4 షెడ్లు) డైరీ ఫామ్ భూమి టైటిల్ డీడ్స్ మరియు అందులోని షెడ్స్‌కు సంబంధించిన న్యాయసమ్మతంగా తనఖాపుంచబడిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు** : షేక్ మస్తాన్ యొక్క భూమి; **దక్షిణం** : డొంక, **పడమర** : డొంక; **ఉత్తరం** : పంట కాలువ.

రిజర్వుధర : రూ.48,54,000/- ధరావత్తు సొమ్ము ధరావత్తు రిజర్వు ధరలో 10%: రూ.4,85,400/- బిడ్ పెంపుదల : రూ.49,000/-

9) ఋణగ్రహీత(లు)/ సహ-పూచీదారు(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు) : 1) శ్రీ కాక రవీంద్ర ప్రసాద్, తండ్రి : వెంకటేశ్వర రావు, చిరునామా 1: డి.నెం.37-1-388(22), నెల్లూరు బస్టాండ్ దగ్గర, దారావారి తోట, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001, **చిరునామా 2:** డి.నెం.2-51 దగ్గర, నేతపాలెం గ్రామం, పొదిలి మండలం, ప్రకాశం జిల్లా, **2) శ్రీమతి కాక నాగ సారిక, భర్త : శ్రీ కాక రవీంద్ర ప్రసాద్, చిరునామా 1:** డి.నెం.37-1-388(22), నెల్లూరు బస్టాండ్ దగ్గర, దారావారి తోట, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001, **చిరునామా 2:** డి.నెం.2-51 దగ్గర, నేతపాలెం గ్రామం, పొదిలి మండలం, ప్రకాశం జిల్లా.
బకాయి మొత్తము : ది.30-04-2023 నాటికి **రూ.24,66,918.90 (అక్షరాల ఇరవై నాలుగు లక్షల అరవై ఆరు వేల తొమ్మిది వందల పద్దెనిమిది రూపాయలు మరియు తొంభై పైసలు మాత్రమే)** మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ప్రకాశం జిల్లా, పొదిలి సబ్-రిజిస్ట్రార్, పొదిలి మండలం, పొదిలి గ్రామ పంచాయతి, పొదిలి గ్రామం, సమీప డోర్ నెం.2-51, నేతపాలెం సర్వే నెం.247/6 వద్దగల **శ్రీ కాక రవీంద్ర ప్రసాద్, తండ్రి : వెంకటేశ్వర రావు**కి చెందిన 200 చ॥గ॥ల విస్తీర్ణము గల స్థలం మరియు అందులో నిర్మితమైన రెసిడెన్షియల్ భవనమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : ఉత్తరం** : పంచాయతి రోడ్డు, **తూర్పు** : ఎగ్రికూటెంట్స్ యొక్క మిగిలిన స్థలం, **దక్షిణం** : ఎద్దు వెంకటేశ్వర్లు యొక్క ఇల్లు, **పడమర** : దారి.

రిజర్వుధర : రూ.20,91,000/- ధరావత్తు ధరావత్తు రిజర్వు ధరలో 10%: రూ.2,09,100/- బిడ్ పెంపుదల : రూ.21,000/-

10) ఋణగ్రహీత(లు)/ సహ-పూచీదారు(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు) : 1) శ్రీమతి ఇందిర బొల్లా, భర్త: సాంబశివరావు, డి.నెం.40-16-18(1), గోపాల్‌నగర్, 4వ లైను, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఎపి-523001, **2వ చిరునామా:** ప్లాట్ నెం.జి3, గ్రౌండ్ ఫ్లోర్, శ్రీ శ్రీనివాస ఎన్‌క్లేవ్, ఆశ్రమం దగ్గర, మంగమూరు రోడ్డు, ఒంగోలు. **2) శ్రీ సాంబశివరావు బొల్లా,** డి.నెం.40-16-18(1), గోపాల్‌నగర్, 4వ లైను, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఎపి-523001, **2వ చిరునామా:** ప్లాట్ నెం.జి3, గ్రౌండ్ ఫ్లోర్, శ్రీ శ్రీనివాస ఎన్‌క్లేవ్, ఆశ్రమం దగ్గర, మంగమూరు రోడ్డు, ఒంగోలు.
బకాయి మొత్తము : ది.31-07-2023 నాటికి **రూ.22,37,918.04 పై॥ (అక్షరాల ఇరవైరెండు లక్షల ముప్పైఏడు వేల తొమ్మిది వందల పద్దెనిమిది రూపాయలు మరియు నాలుగు పైసలు మాత్రమే)** మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు
స్థిరాస్తి వివరములు : ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు ఎస్ఆర్ఓ, ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్, మంగమూరు రోడ్డు, రామచంద్రా మిషన్ దగ్గర, పేర్నమిట్ట సర్వే నెం.1771 మరియు177/2 నందలి 20 చ॥గ॥ల అవిభాజితా మరియు అనిర్దేశిత స్థలము నందు గల శ్రీ శ్రీనివాస ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్‌లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ప్లింత్ ఏరియా మరియు కామన్ ఏరియాతో గల 920 చ॥అ॥ల ఆర్‌సిసి కన్‌స్ట్రక్షన్‌తో గల **శ్రీమతి ఇందిర బొల్లా, భర్త: సాంబశివరావు** గారికి చెందిన ఫ్లాట్ నెం.జి3కి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు** : శూన్యాకాశము; **పడమర** : మెట్లు కలిగియున్న వరండా; **ఉత్తరం** : శూన్యాకాశము; **దక్షిణం** : శూన్యాకాశము.

రిజర్వుధర : రూ.19,54,000/- ధరావత్తు ధరావత్తు రిజర్వు ధరలో 10% : రూ.1,95,400/- బిడ్ పెంపుదల : రూ.20,000/-

ఈ- వేలం తేది మరియు సమయం : 29-11-2023, మధ్యాహ్నం 12.00 గం॥ల నుండి 5.00 గం॥ల వరకు

రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ బిడ్డింగ్ నియమాలు మరియు అమ్మకం నియమనిబంధల కొరకు చూడండి.
https://www.mstcecommerce.com/auctionhome.ibapi/index.jsp మరియు లాగిన్ మరియు రిజిస్ట్రేషన్ కొరకు బయర్ గైడ్‌ను క్లిక్ చేయండి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 యొక్క రూలు 8(6)/రూలు 9(1) ల ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం. ఆసక్తి గల బిడ్డర్లు అస్తి పరిశీలన కోసం తేది : 22-11-2023 నందు అధీకృత అధికారిని సంప్రదించవలెను. ఈ నోటీసు ప్రకటన పై లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6)/రూలు 9(1) క్రింద పైన తెలిపిన తేదిన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

ప్రదేశం : ఒంగోలు, తేది : 03-11-2023 సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజనల్ కార్యాలయం, ఒంగోలు.

విలక్షణ తారకు నివాళి

- విలక్షణ నటుడు చంద్రమోహన్‌తో జిల్లాకు అనుబంధం
- జిల్లాకు చెందిన నిర్మాతల సినిమాల్లో నటించిన చంద్రమోహన్
- అక్కినేని కళాపరిషత్ ఆధ్వర్యంలో ఆయనకు ఘన సత్కారం
- చంద్రమోహన్ జ్ఞాపకాలు స్మరించుకుంటున్న జిల్లా ప్రజలు


జిల్లా దర్శక నిర్మాతలతో విలక్షణ నటుడు చంద్రమోహన్ (ఫైల్)

ఒంగోలు మెట్రో: చంద్రమోహన్..సినీ వినీలాకాశంలో విలక్షణ నటుడిగా వెలుగొందిన ధృవతార. ఏ పాత్రలో నటించినా ఆ పాత్రలో పరకాయ ప్రవేశం చేసి.. ప్రేక్షకుల గుండెలో చిరస్థాయిగా నిలిచిపోయిన ఆయన శనివారం ఆకస్మికంగా మృతిచెందడం అభిమానులను విషాదంలో నింపింది. ప్రకాశం జిల్లాతో ఆయనకు ఎనలేని అనుబంధం ఉంది. 932కుపైగా సినిమాల్లో చంద్రమోహన్ నటించగా వాటిలో కొన్ని చిత్రాలకు జిల్లాకు చెందిన వారు నిర్మాతలుగా ఉన్నారు. ఆయనతో కలిసి నటించిన వారూ, ఆయన నటించిన చిత్రాలకు సాంకేతిక సహకారం అందించిన వారూ జిల్లాలో ఉన్నారు. అనేక మందితో ఆయనకు స్నేహ పరిచయాలు ఉన్నాయి. ముత్యాల సుబ్బయ్య దర్శకత్వంలో 1988 సంవత్సరంలో 'సగటు మనిషి' చిత్రంలో చంద్రమోహన్ హీరోగా నటించారు. 1995లో 'అమ్మాయి కాపురం'లో హీరోయిన్ తండ్రిగా, 2000 సంవత్సరంలో సినీ హీరో గోపీచంద్ 'తొలివలపు' సినిమాలో గోపిచంద్ తండ్రిగా నటించారు. ఈ సినిమాలకు ప్రొడ్యూసర్లుగా ఎం.నాగేశ్వరరావు, మద్దాల తిరుపతిరావు, సింగయ్య వ్యవహరించారు. ఈ సినిమాలతో మన జిల్లా వాసులకి చంద్రమోహన్‌తో మంచి సంబంధాలు ఏర్పడ్డాయి. కళ్లగుంట కృష్ణయ్య ఆధ్వర్యంలో ఒంగోలు సీవీఎన్ రీడింగ్ రూమ్ ఆవరణలో అక్కినేని కళాపరిషత్ నాటక ఉత్సవాల్లో చంద్రమోహన్‌ను ఘనంగా సన్మానించారు. 2012వ సంవత్సరంలో ఒంగోలులో వివేకానంద విద్యావిహార్ స్కూల్ వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాల్గొని హెడ్ మాస్టర్ రమాదేవిని కరస్పాండెంట్ రఘు ప్రదీప్‌ను సన్మానించారు.

చంద్రమోహన్ ఆకస్మిక మృతిపట్ల శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షుడు కుర్రా ప్రసాద్ బాబు ప్రకాశం జిల్లా రచయిత సంఘం అధ్యక్షుడు పొన్నూరు శ్రీనివాసులు సంతాపం తెలిపారు.


అక్కినేని కళాపరిషత్ నాటక ఉత్సవాల్లో జ్యోతిప్రజ్వలన చేస్తున్న సినీనటుడు చంద్రమోహన్ (ఫైల్)


అతిథులకు జ్ఞాపికలు అందజేస్తూ.. (ఫైల్)



భుజం తట్టి అభినందించారు..

అక్కినేని కళాపరిషత్ వారు చంద్రమోహన్‌ను సన్మానించేందుకు ఒంగోలు ఆహ్వానించినప్పుడు వారి సన్మాన సభకు వ్యాఖ్యాతగా వ్యవహరించే అవకాశం నాకు కలిగింది. వందలాది సినిమాల్లో హీరోగా నటించినా ఇసుమంత గర్వం కూడా లేకపోవడం ఆయన విజయ రహస్యం ఏమోనని అనిపించింది. ఆయన గురించి పరిచయ వాక్యాలు పలికినప్పుడు మీరు మంచి మాటకారండి అని భుజం తట్టినప్పుడు నాలో కలిగిన ఆనందం అంతా ఇంతా కాదు. చంద్రమోహన్ మరణం తెలుగు చిత్రసీమకు తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి కలగాలి.

– పొన్నూరు వేంకట శ్రీనివాసులు, అధ్యక్షుడు, ప్రకాశం జిల్లా రచయితల సంఘం



నా సినిమాల్లో ఆయనే హీరో

చంద్రమోహన్ హీరోగా ఆయనతో పలు సినిమాలు నిర్మించాను. ఆయనతో తీసిన సినిమాల్లో అమ్మాయి కాపురం చాలా సూపర్ హిట్ అయింది. మాకు కూడా సినిమా ద్వారా మంచి పేరు వచ్చింది. ఆయన మృతి తీవ్ర ఆవేదన కలిగించింది.

– మద్దాల తిరుపతిరావు, ప్రొడ్యూసర్



నరక చతుర్దశి సందర్భంగా ఒంగోలులోని నిర్మల్ నగర్ గణపతి యువసేన ఆధ్వర్యంలో నరకాసురు దహనం నిర్వహించారు. యువకులు, మహిళలు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొని నరకాసురుని దిష్టిబొమ్మను దహనం చేశారు. - ఒంగోలు మెట్రో

క్లుప్తంగా

పుల్లలచెరువు-శ్రీశైలం బస్సు ప్రారంభం


శ్రీశైలం బస్సుకు స్వాగతం పలుకుతున్న ప్రజాప్రతినిధులు

పుల్లలచెరువు: పుల్లలచెరువు మండల ప్రజల 30 సంవత్సరాల కల నేడు సాకారమైంది. పుల్లలచెరువు నుంచి పుణ్యక్షేత్రమైన శ్రీశైలానికి బస్సు సౌకర్యం కల్పించాలని మార్కాపురం, వినుకొండ డిపో వారిని ఎన్నో సార్లు కోరారు. కానీ అధికారులు పట్టించుకోలేదు. పుల్లలచెరువుకు చెందిన గోవింద్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ వైఎస్సార్ సీపీ ఓసీ యూత్ ప్రెసిడెంట్‌గా ఎన్నికవడంతో తనకున్న పరిచయాలతో టీటీడీ మాజీ చైర్మన్ సుబ్బారెడ్డి, రాష్ట్ర పురపాలకశాఖమంత్రి ఆదిమూలపు సురేష్, ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డిలను కలిసి పుల్లలచెరువు ప్రజల కోరికను తెలియచేసి వారి సహకారంతో అధికారులతో మాట్లాడారు. దీంతో శనివారం వినుకొండ డిపో నుంచి పుల్లలచెరువు మీదుగా శ్రీశైలం బస్సును ప్రారంభించారు. ఈసందర్భంగా పుల్లలచెరువుకు బస్సు రాగానే ఎంపీపీ వెంకటయ్య, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ సుబ్బారెడ్డి, ఎంపీటీసీ రాములు, మంత్రి పీఆర్వో శ్రీనివాసరావు, సర్పంచ్‌లు కోటిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, నాయకులు జానకిరఘు, పయ్యావుల ప్రసాద్, వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గోపి పురప్రముఖులు కలిసి బస్సుకు స్వాగతం పలికి బస్సు డ్రైవర్, కండక్టర్ ను సన్మానించి పుల్లలచెరువు నుంచి శ్రీశైలానికి 20 టికెట్‌లను కొనుగోలు చేశారు. ఈ బస్సు ప్రతి రోజు పుల్లలచెరువు నుంచి ఉదయం గం.7.30 కు శ్రీశైలం బయలదేరుతుందని వారు తెలిపారు. పుల్లలచెరువు ప్రజలు బస్సు ఏర్పాటుకు సహకరించిన గోవింద్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

జేసీఎల్ఏ రాష్ట్ర అధ్యక్షుడిగా పుష్పరాజు



చీరాల రూరల్: ఆంధ్రప్రదేశ్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలల అసోసియేషన్ (జేసీఎల్ఏ) అధ్యక్షుడిగా చీరాలకు చెందిన కామర్స్ లెక్చరర్ గారపాటి పుష్పరాజును ఎన్నుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలల అధ్యాపకుల రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని మాజీ ఆర్ఐఓ జెడ్ఎస్ రామచంద్రరావు అధ్యక్షతన శనివారం గుంటూరులో నిర్వహించినట్లు పుష్పరాజు తెలిపారు. ఈసమావేశానికి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు చెందిన ఎయిడెడ్ జూనియర్ కళాశాలల అధ్యాపకులు హాజరయ్యారు. సమావేశంలో చీరాల సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాలలో కామర్స్ లెక్చరర్‌గా విధులు నిర్వర్తిస్తున్న పుష్పరాజును రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా వైఎస్సార్ కడపకు చెందిన ఎకనామిక్స్ లెక్చరర్ ఈశ్వర్, జనరల్ సెక్రటరీగా తాడికొండకు చెందిన సివిక్స్ లెక్చరర్ చావా రామారావును ఎన్నుకున్నారు.

జాతీయ కరాటే పోటీలకు ఇద్దరు విద్యార్థులు ఎంపిక


కరాటే పోటీలలో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు


శ్రీగురుదత్త సీఈవో జయప్రకాష్ వద్ద నుంచి అభినందనలు అందుకుంటున్న ప్రకాష్

ఒంగోలు: మన్యం జిల్లా పార్వతీపురం గిరిజన ఆశ్రమ గురుకుల పాఠశాల, కాలేజీలో జరిగిన రాష్ట్ర స్థాయి 67వ కరాటే పోటీల్లో జిల్లా నుంచి ఇద్దరు విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని కరాటే కోచ్ నల్లూరి మోహన్‌రావు, ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ పోటీలు ఈనెల 9 నుంచి 11వ తేదీ వరకు అండర్ 14, అండర్ 17, అండర్ 19 విభాగాల్లో జరిగాయన్నారు. 82 కేజీల కుమితే విభాగంలో, 70 కేజీల విభాగంలో సీహెచ్ ప్రకాష్ (ఒంగోలు గురుదత్త) బంగారు పతకాన్ని, అదే విధంగా పి.సాయి వెంకట శివ (మార్కాపురం) బంగారు పతాకాన్ని కైవసం చేసుకున్నారు. అండర్ 17 బాలుర విభాగంలో 74 కేజీల విభాగంలో ఎస్.జస్వంత్‌రెడ్డి (మార్కాపురం) ద్వితీయ స్థానం, 50 కేజీల విభాగంలో ఎస్.చరణ్‌కుమార్ మూడోస్థానం, అండర్ 14 కేటగిరీలో 45 కేజీల విభాగంలో జేకేఎస్‌సీ భార్గవ్ ద్వితీయ స్థానం, 60 ప్లస్ కేజీల విభాగంలో ఎస్‌కే మొహమ్మద్ షాకీర్ బాషా ద్వితీయ స్థానం, అండర్ 19 బాలుర కేటగిరీలో 62 కేజీల విభాగంలో సాయిమోక్షజ్ఞ మూడోస్థానం, అండర్ 14 బాలికల విభాగంలో 50ప్లస్ కేజీల విభాగంలో ఎస్‌కే ముస్కాన్ ద్వితీయస్థానం, 26 కేజీల విభాగంలో సాయి త్రిష మూడో స్థానం సాధించారు.

విజేతలను జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి కె.వనజ, జిల్లా కరాటే చైర్మన్ ఎం.అశోక్‌రెడ్డి, అధ్యక్షుడు గుండవరపు రాఘవ, ఉపాధ్యక్షులు సుబ్బారావు, శ్రీప్రతిభ విద్యా సంస్థల సీఈవో నల్లూరి జయప్రకాష్ నారాయణ, ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు కుర్రా భాస్కరరావు అభినందించారు.

గొట్లగట్టులో జిల్లా స్థాయి కబడ్డీ పోటీల శిక్షణ


శిక్షణలో పాల్గొన్న కబడ్డీ క్రీడాకారులతో హెచ్ఎం


కబడ్డీ శిక్షణలో క్రీడాకారులు

కొనకనమిట్ల: మండలంలోని గొట్లగట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అండర్ 14 కబడ్డీ శిక్షణ శిబిరాన్ని శనివారం ప్రారంభించారు. పాఠశాల హెచ్ఎం విజయలక్ష్మి క్రీడాకారులను పరిచయం చేసుకొని శిక్షణలో మంచి మెళకువలు నేర్చుకోవాలని కోరారు. రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో మంచి ప్రతిభ చూపి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల పీడీ ఎం.బాలగురవయ్య మాట్లాడుతూ 10 రోజుల పాటు జెడ్పీ పాఠశాల ఆవరణలో జిల్లాలోని పలు పాఠశాలల నుంచి ఎంపికైన 20 మంది కబడ్డీ క్రీడాకారులకు పీఈటీల పర్యవేక్షణలో శిక్షణ ఇస్తారన్నారు.

ఈ నెల 19, 20 తేదీల్లో అన్నమయ్య జిల్లా చిట్వేలులో నిర్వహించే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో జిల్లా తరపున ఇక్కడ శిక్షణ పొందిన కబడ్డీ క్రీడాకారులు పాల్గొంటారని అన్నారు. కార్యక్రమంలో పీఈటీ అచ్చయ్య, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బెట్టకు రాకుండా తట్టుకొనే రకాలను ఎన్నుకోవాలి

- డీపీఎం డీ వాణీశ్రీ


ప్రకృతి వ్యవసాయ సాగు పద్ధతులు నేర్పుతున్న సిబ్బంది

దగ్గుబాడు (కారంచేడు): వర్షాభావ పరిస్థితుల్లోను పంటలను కాపాడుకోవడానికి అవసరమైన డ్రాపింగ్, ప్రూఫింగ్ పద్ధతులను అవలంభించి పంటలను కాపాడుకోవాలని డీపీఎం డీ వాణీశ్రీ అన్నారు. శనివారం ఆమె మండలంలోని దగ్గుబాడు గ్రామంలో ప్రకృతి వ్యవసాయ అవగాహన కార్యక్రమంలో రైతులతో మాట్లాడారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులున్న కారణంగా పంటలకు సాగునీరు అందుబాటులో లేకపోయినా బెట్టకు రాకుండా తట్టుకొనే పంటలనే ఎన్నుకోవాలన్నారు. ప్రధానంగా కంది, ఆముదం, జొన్న, దోస, ఆవాలు, చిక్కుడు వంటి పంటలను సాగుచేసుకోవాలని ఆమె సూచించారు. చిక్కుడులో మూడు అడుగుల దూరంలో ఒక పాదులో కంది, జొన్న, దోస, ఆవాలు వంటి పంటలను సాగు చేసుకోవాలన్నారు. దీని వల్ల కరువు పరిస్థితుల్లోను పంటలను నష్టపోకుండా ఆదాయం పొందే వీలుంటుందన్నారు. పాదులు ఎలా ఏర్పాటు చేసుకోవాలో నమూనాలను ప్రదర్శించారు. వీటి సాగుపద్ధతులపై మక్కువ చూపుతున్నారని ఆమె తెలిపారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జ్ యూ శివకుమార్, ఐసీపీఎస్ కే అర్చన, టీ అనీల్, కే కవిత, జీ అనీల్‌కుమార్, రైతులు సీహెచ్ లాజరస్, కే బాజీ, ఎం శ్రీనివాసరావు, పీ హనుమంతరావు, ఎస్‌కే మస్తాన్‌లు పాల్గొన్నారు.



ఒంగోలు పెద్ద మార్కెట్‌లో పూల దుకాణాల వద్ద కొనుగోలుదారుల రద్దీ..




ఒంగోలు బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ సమీపంలో రకరకాల ఆకృతుల్లో ఉన్న దీపాలను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్న మహిళలు







వెలుగుల పండగకి.. ఊరంతా వేడుక

దీపావళి పర్వదినం సందర్భంగా బాణసంచా, దీపాలు విక్రయించే దుకాణాలు కొనుగోలుదారులతో రద్దీగా మారాయి. మార్కెట్‌లో రకరకాల ఆకృతుల్లో ఆకట్టుకునే దీపాలు కొలువుదీరాయి. - సాక్షి, ఒంగోలు

కార్తీక మాసానికి ముస్తాబైన శివాలయాలు


జమ్ములపాలెంలోని 1,116 మహాశివలింగ వేదిక


పసుకుదురులో ముస్తాబైన శివాలయం

- జమ్ములపాలెంలో 108 శక్తి పీఠ 1,116 మహాశివలింగ సహిత పంచముఖేశ్వరాలయం
- పసుకుదురులో రామలింగేశ్వరస్వామి ఆలయం
- భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి

టంగుటూరు: మండలంలోని జమ్ములపాలెం 108 శక్తి పీఠ 1,116 మహాశివలింగ సహిత పంచ ముఖేశ్వరాలయం, పసుకుదురు రామలింగేశ్వర స్వామి ఆలయాలు మహా శివరాత్రికి ముస్తాబయ్యాయి. ఆలయాల్లో భక్తులకు సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జమ్ములపాలెంలోని 108 శక్తి పీఠ 1,116 మహాశివలింగ సహిత పంచముఖేశ్వారాలయం ఏర్పడిన శ్రీగురుమాత పాదర్తి వెంకట శేషమాంబ - పేరిశెట్టి రెలిజియస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుప్రభాత సేవతో ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, నిర్వహిస్తారు. ప్రత్యేకంగా శివుడికి అత్యంత ప్రీతిపాత్రమైన మహాలింగోద్భవ పూజ నిర్వహిస్తారు. మూగజీవాలు సైతం మోక్షం పొందిన మహాశివరాత్రి పర్వదినాన శ్రీపంచముఖేశ్వరుడుకి అర్ధరాత్రి 12: 30 నిమిషాలకు మహాదేవుడు లింగరూపమైన సమయంలో మహాలింగోద్భవ పూజలు నిర్వహిస్తారు. అలాగే పసుకుదురులో శ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయం, ఒకనాటి దక్షిణ కాశిగా ఎదిగిన మేకైక సనాతన శివక్షేత్రం, మహాశివరాత్రి పర్వదినాన శివాలయంలో నూతనంగా నిర్మించిన గాలి గోపురం ప్రారంభం కానుంది. ప్రాచీన శివాలం అవడంతో అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుంటారు.

లైసెన్స్ లేకుండా టపాసులు విక్రయిస్తే చర్యలు

- ఎస్పీ మలికాగర్గ్



ఒంగోలు టౌన్: లైసెన్సులు లేకుండా ఎవరైనా బాణసంచా తయారు చేసినా, నిల్వ చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ మలికాగర్గ్ హెచ్చరించారు. ఆ మేరకు శనివారం ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా లైసెన్స్ కలిగిన దుకాణాల్లో మాత్రమే బాణసంచా విక్రయించాలని స్పష్టం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో, నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దుకాణాల వద్ద ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామగ్రి సిద్ధంగా ఉంచుకోవాలని వివరించారు. దుకాణాలకు దూరంగా వాహనాలను నిలుపుకునేలా చూడాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా అక్రమంగా బాణసంచా నిల్వ చేసినా, విక్రయిస్తున్నా వెంటనే పోలీసు డయల్ 112, వాట్సాప్ నంబర్ 9121102266కు సమాచారం తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. దీపావళి సందర్భంగా టపాసులు కాల్చే సమయంలో పిల్లల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులను కోరారు. పెద్దల పర్యవేక్షణలో బాణసంచా కాల్చేలా చూడాలన్నారు.

ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ...

ప్రజలందరూ దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవాలని, ఈ దీపావళి చీకట్లను పారదోలి ప్రజల జీవితాల్లో మరిన్ని వెలుగులు నింపాలని ఎస్పీ మలికాగర్గ్ ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా దీపావళి పండుగను జరుపుకుంటారని, ప్రజలకు మంచి జరగాలని కోరుకుంటున్నానని దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

పరీక్షల నియంత్రణ అధికారికి జేఏసీ శుభాకాంక్షలు

ఒంగోలు సెంట్రల్: ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షల నియంత్రణ అధికారిగా నియమితులైన ఇంటర్ బోర్డు ఆర్జేడీ వీవీ సుబ్బారావును ఏపీ కాంట్రాక్ట్ లెక్చరర్ల జేసీఏ బాధ్యులు శనివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షల బోర్డు సీఓఈగా బాధ్యతలు చేపట్టిన ఆయనను ఒంగోలులో కలిసి కాంట్రాక్ట్ లెక్చరర్ల సర్వీసు వివరాల సేకరణలో చోటుచేసుకుంటున్న అంశాలు, ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు. రాష్ట్ర కాంట్రాక్ట్ లెక్చరర్ల జేఏసీ చైర్మన్ కుమ్మరకుంట సురేష్, కో చైర్మన్ కల్లూరి శ్రీనివాస్, బీవీ కాశీరత్నం, ఎ.హనుమంతరావు, వెంకటరావు, డాక్టర్ రావూరు వేణు తదితరులు పాల్గొన్నారు.


సుబ్బారావుకు అభినందనలు తెలుపుతున్న కాంట్రాక్ట్ లెక్చరర్లు

ఎస్జీఎఫ్ ఏపీ బ్యాడ్మింటన్ జట్ల ఎంపిక

విశాఖ స్పోర్ట్స్: పాఠశాలల క్రీడా సమాఖ్య జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొనే ఏపీ జట్టుకు బాల ప్రణయ్, అపర్ణ, మురారి, నక్షత ఎంపికయ్యారు. అండర్ 14 బాలబాలికల రెండింటా అనంతపురం క్రీడాకారులు, అండర్ 17లో విశాఖ క్రీడాకారులు చక్కటి ప్రతిభ కనబరిచారు. విశాఖ స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో మూడు రోజుల పాటు అండర్ 14, 17 బాలబాలికల విభాగాల్లో ఎంపిక పోటీలను టీమ్, వ్యక్తిగత అంశాల్లో విశాఖ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏపీలోని 13 ఉమ్మడి జిల్లాల జట్లు ఈ సెలక్షన్స్‌లో పాల్గొన్నాయి. టీమ్‌లో సింగిల్స్, రివర్స్ సింగిల్స్‌తో పాటు డబుల్స్ పోటీలు జరగ్గా, వ్యక్తిగత విభాగం సింగిల్స్‌లో సత్తాచాటిన వారిని రాష్ట్ర ఎస్జీఎఫ్ జట్టుగా ఐదుగురేసి చిన్నారులను ఎంపిక చేశారు. అండర్ 14 బాలురలో ఎస్.మురారి వెంకట్ (అనంతపురం), ఎం.కృష్ణకార్తీక్ (తూర్పుగోదావరి), జి.సాయివేదవ్యాస్ (చిత్తూరు), కే ఈశ్వర్‌సాయి (అనంతపురం), ఎస్.హేమంత్‌శ్రీ (పశ్చిమగోదావరి) ఎంపికవగా, నానిబాబు, యజ్ఞదత్, సుహాస్ స్టాండ్‌బైగా నిలిచారు. బాలికల్లో జె.నక్షత్ర (అనంతపురం), ఆర్.యశ్వితసాయి (కృష్ణ), డీవీ యజ్ఞశ్రీ (అనంతపురం), డి.ఆశాశ్రీ (ప్రకాశం), సీహెచ్ మోక్షజ్ఞ (శ్రీకాకుళం) ఎంపికయ్యారు. మనోజ్ఞ, బృందవాణి, శేష్మక స్టాండ్‌బైగా నిలిచారు. అండర్ 17 బాలురలో బాలప్రణయ్ (విశాఖ), టి.నిఖిల్ ప్రకాష్ (కర్నూలు), ఎ.త్రిలోక్ (పశ్చిమగోదావరి), కేఎస్ వెంకటప్రణీత్ (తూర్పుగోదావరి) ఎంపికవగా బాలికల్లో అపర్ణ (విశాఖ), సీహెచ్ భవితశ్రీ (పశ్చిమగోదావరి), ఎన్.సౌమ్యశ్రీ, (తూర్పుగోదావరి), బి.హర్షిత (విశాఖ) జట్టుకు ఆడనున్నారు. వీరంతా ఏపీ తరపున అండర్ 14, 17 బాలబాలికల విభాగాల్లో పోటీపడనున్నారు.

వరిలో సమగ్ర పంట యాజమాన్యం ముఖ్యం


రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

ఒంగోలు సెంట్రల్: వరిలో సమగ్ర పంట యాజమాన్యం ముఖ్యమని డీఆర్‌సీ వ్యవసాయాధికారులు శైలజారాణి, శేషమ్మ పేర్కొన్నారు. చీమకుర్తి మండలం పాటిమీదవారిపాలెంలో శనివారం ఫార్మర్ ఫీల్డ్ స్కూల్ నిర్వహించారు. గ్రామానికి చెందిన చీదర్ల కోటయ్య పొలంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలు విషయాలపై రైతులకు అవగాహన కల్పించారు. చీమకుర్తి మండల వ్యవసాయాధికారి డీవీ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

క్వారీలో కాలుజారి కార్మికుడు మృతి


గుర్రప్ప

బల్లికురవ: గ్రానైట్ క్వారీలో రాయి కటింగ్ చేస్తుండగా కాలుజారి కిందపడి ఓకార్మికుడు మృతి చెందాడు. ఈఘటన శనివారం బల్లికురవ మండలంలోని కొనిదెన రెవెన్యూలోని ఈర్లకొండ ఇంపీరియల్ క్వారీలో జరిగింది. అందిన సమాచారం ప్రకారం.. వైఎస్సార్ కడప జిల్లా బ్రహ్మంగారి మఠానికి చెందిన తిప్పన గుర్రప్ప (44) క్వారీలో కటింగ్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. విధుల్లో భాగంగా కటింగ్ చేస్తుండగా రాయి చివరికి రావటంతో ప్రమాదవశాత్తు రాయిపై నుంచి జారి కింద పడ్డాడు. ఈ ప్రమాదంలో గుర్రప్ప తలకు గాయాలయ్యాయి. హుటాహుటిన క్షతగాత్రుడిని నరసరావుపేట వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ చనిపోయాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు కలరు. ప్రమాద స్థలాన్ని బల్లికురవ పోలీసు స్టేషన్ ఏఎస్సై సీ. బాలకృష్ణ పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు.

జిల్లా గ్రంథాలయంలో అబుల్ కలాం ఆజాద్ జయంతి

ఒంగోలు మెట్రో: స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో భారత తొలి విద్యాశాఖామంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవం, జాతీయ మైనార్టీ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి, ఉపగ్రంథ పాలకురాలు బొమ్మల కోటేశ్వరి, సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు

యోగి వేమన రెడ్ల సత్రంలో 27న కార్తీక వనభోజనాలు

చీమకుర్తి: రామతీర్థంలోని యోగి వేమన రెడ్ల సత్రంలో ఈ నెల 27వ తేదీ కార్తీక పౌర్ణమి సందర్భంగా భారీ ఎత్తున వనభోజనాలు ఏర్పాటు చేయాలని సత్రం నిర్వాహకులు తీర్మానించారు. శనివారం రామతీర్థంలోని సత్రంలో సత్రం అధ్యక్షుడు మారం వెంకారెడ్డి అధ్యక్షతన సభ్యులు సమావేశమయ్యారు. కార్తీక వనభోజనాల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సభ్యులకు వెంకారెడ్డి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గంగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, పోకూరి రామకృష్ణారెడ్డి, అంబటి వీరారెడ్డి, మారం వెంకటేశ్వరరెడ్డి, సంగం బక్కిరెడ్డి, స్థానిక సభ్యులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న మారం వెంకారెడ్డి

రాఘవ డిగ్రీ కాలేజీకి ఏఎన్‌యూ దూర విద్యా కేంద్రం మంజూరు

ఒంగోలు: స్థానిక లాయరుపేటలోని రాఘవ డిగ్రీ కాలేజీకి ఆచార్య నాగార్జున యూనివర్శిటీ (ఏఎన్‌యూ) దూర విద్యా కేంద్రం మంజూరైనట్లు కాలేజీ కరస్పాండెంట్ లింగిశెట్టి గోవిందరాజు, ప్రిన్సిపాల్ కేవీ సాయిబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న విద్యా సంవత్సరంలో నోటిఫికేషన్ ద్వారా కాలేజీలో ప్రవేశాలు ఉంటాయన్నారు. దూర విద్య ద్వారా బీఏ అన్ని కోర్సులు, బీకాం జనరల్, బీకాం కంప్యూటర్స్, బీఎల్ఐఎస్‌సీ, ఎంఎల్ఐఎస్‌సీ, పీజీ కోర్సులకు సంబంధించి ఎంఏ అన్ని కోర్సులు, ఎంకాం, ఎంఎస్‌డబ్ల్యూ, ఒక ఏడాది డిప్లమా కోర్సులు ఉన్నాయన్నారు. అడ్మిషన్లకు కాలేజీలో, ఏఎన్‌యూ వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవచ్చని ఏఎన్‌యూ దూర విద్యా కేంద్రం స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ కోలా వెంకట సాయిబాబు తెలిపారు.

బావిలో పడి వ్యక్తి మృతి


మృతుడు వెంకటేశ్వర రెడ్డి (ఫైల్)

కురిచేడు: బావిగట్టుపై కూర్చుని తూలి బావిలోపడి వెలుతుర్ల వెంకటేశ్వరరెడ్డి (40)మృతి చెందిన సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. వెంకటేశ్వరరెడ్డి రెండు రోజుల క్రితం స్థానిక చిన్న రామస్వామి ఆలయం పక్కన ఉన్న బావిగట్టుపై కూర్చుని నిద్రమత్తులో బావిలో పడ్డాడు. వెంకటేశ్వరరెడ్డికి బాతాఖాని చేసి అక్కడే ఉండిపోయాడు. ఆ బావి గట్టుపై నిత్యం యువకులు, వృద్ధులు కూర్చుని మాట్లాడుకోవటం పరిపాటి. అయితే వెంకటేశ్వరరెడ్డి పొద్దుపోయిన తరువాత గట్టుపై కూర్చుని పడిపోయి ఉండని భావిస్తున్నారు. వెంకటేశ్వరరెడ్డికి సోదరుడు, చెల్లెల్లు, తల్లి వేర్వేరుగా నవశిస్తున్నారు. వెంకటేశ్వరరెడ్డికి వివాహం కాకపోవటంతో తల్లి వద్ద ఉంటున్నాడు. రోజూ ఇంటికి పోకుండా ఎక్కడంటే అక్కడే ఉంటుంటాడు. అందువలన వెంకటేశ్వర రెడ్డి రెండు రోజులుగా కనిపించక పోయినా గుర్తించలేదు. శనివారం ఉదయం యథావిధిగా బావి గట్టుపై కూర్చున వారు బావిలో నుంచి దుర్వాసన వస్తుండటంతో లోపలికి తొంగి చూశారు. లోపల శవం కనిపించటంతో చొక్కా చూసి వెంకటేశ్వరరెడ్డి అని నిర్ధారించారు. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని వెలికి తీసి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

బంగారం, వెండి ఆభరణాలు చోరీ?



చోరీ జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న డీఎస్పీ ప్రసాదరావు, సీఐ శేషగిరిరావు

చీరాల: ఓ ఇంట్లో దొంగలు చొరబడి బంగారం, వెండి దోచుకెళ్లిన ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. చీరాల పట్టణంలోని పేరాల వద్దే నాగేశ్వరరావు వీధిలోని పి.సుబ్బారావు దంపతులు నివాసం ఉంటున్నారు. కాంక్రీట్ చిప్స్, మార్బుల్స్ వ్యాపారం చేస్తుంటారు. దీపావళి పండగ నిమిత్తం హైదరాబాద్‌లో ఉంటున్న కుమారుడి వద్దకు శుక్రవారం రాత్రి వెళ్లారు. శనివారం ఉదయం ఇంటి తలుపులు తీసి ఉండడాన్ని గమనించిన స్థానికులు విషయాన్ని పోలీసులకు తెలిపారు. అలాగే బాధితులకు బంధువులు తెలిపారు. , ఘటనా స్థలాన్ని ఒన్‌టౌన్ సీఐ శేషగిరిరావు, డీఎస్పీ ప్రసాదరావు పరిశీలించారు. బీరువా తెరచి వస్తువులు కిందపడి ఉన్నాయి. పెద్ద మొత్తంలో బంగారం, వెండి ఆభరణాలు చోరీకి గురైనట్లు సమాచారం. క్లూస్ టీం బృందం ఇంటిలో దుండగుల వేలిముద్రల కోసం పరించారు. డాగ్ స్క్వాడ్ బృందం కూడా ఇంటి పరిసర ప్రాంతాల్లో కలియ తిరిగింది. సీఐ శేషగిరిరావు మాట్లాడుతూ హైదారాబాద్ నుంచి ఇంటి యజమాని సుబ్బారావు వచ్చిన తర్వాత అతని వద్ద నుంచి పూర్తి వివరాలను నమోదు చేస్తామన్నారు.

పక్కన వీధిలో..

వద్దే నాగేశ్వరరావు ఇంటి పక్క వీధిలోని మరో ఇంట్లో చోరీ జరిగింది. ప్రింటింగ్ ప్రెస్ యజమాని ఎం.శ్రీనివాసులు ఇంట్లో గోడకు తగిలించిన చొక్కాలోని రూ.8400 నగదు, ఏటీఎం కార్డులు అపహరించుకెళ్లారు. వేసిన తలుపులు వేసినట్లుగా ఉన్నా నగదు పోవడం గమనార్హం.

బోల్తా పడిన ఇసుక టిప్పర్


కొండపి మండలం అనకర్లపూడి రోడ్డులో తిరగబడిన టిప్పర్

కొండపి (సింగరాయకొండ): ప్రమాదవశాత్తు ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయి ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్ రోడ్డు మార్జిన్‌లో పడిపోయింది. ఈ సంఘటన శనివారం కొండపి మండల పరిధిలోని అనకర్లపూడి రోడ్డులో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. జరుగుమల్లి మండలం కామేపల్లి యార్డు నుంచి ఇసుక లోడ్‌తో చీమకుర్తి వెళ్తున్న ఇసుక టిప్పర్ అనకర్లపూడి వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయి రోడ్డు మార్జిన్ లోని అప్రోచ్ రోడ్డు పైకి టిప్పర్ టైర్లు వెళ్లాయి. ఈ క్రమంలో అప్రోచ్ రోడ్డు సక్రమంగా లేకపోవడంతో టిప్పర్ అదుపు తప్పి తిరగబడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ కొండారెడ్డికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటనపై కేసు రిజిస్టరు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వై. నాగరాజు వివరించారు.

రాష్ట్రస్థాయి సైన్స్ కాంగ్రెస్‌కు ఈదుమూడి విద్యార్థులు


ప్రాజెక్టు విద్యార్థులను అభినందిస్తున్న డీఈవో సుబ్బారావు

నాగులుప్పలపాడు: 31వ రాష్ట్ర స్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్‌కు నాగులుప్పలపాడు మండలంలోని ఈదుమూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు చెందిన ప్రాజెక్టు ఎంపికైనట్లు గైడ్ కె.స్వర్ణలత తెలిపారు. ఒంగోలు డీఆర్ఆర్ఎం పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి సైన్స్ కాంగ్రెస్‌లో ఈదుమూడి పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులు నందిని, అఖిల ప్రదర్శించిన సొగసు చూడ తరమా అనే ప్రాజెక్టు ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపికైనట్లు వివరించారు. స్టెన్సిల్స్ ఉపయోగించి నిరుద్యోగులైన మహిళలు సహజ సిద్ధమైన రంగులతో చీరలు, కర్టన్లకు డిజైన్ చేయడం వంటి అంశంపై ఈ ప్రాజెక్టు తయారు చేసినట్లు వెల్లడించారు. రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపికైన ప్రాజెక్టును తయారు చేసిన విద్యార్థులకు డీఈవో సుబ్బారావు ప్రశంసపత్రాలు అందించి వారి గైడ్ స్వర్ణలతను కూడా అభినందించారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

నాగులుప్పలపాడు: 56వ గ్రంథాలయ వారోత్సవాలను ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు ఉప్పుగుండూరు గ్రంథాలయంలో నిర్వహించనున్నట్లు గ్రంథపాలకుడు ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సభ్యుల వద్ద పుస్తకాలకు ఎలాంటి ఆలస్య రుసుం లేకుండా తీసుకోనున్నట్లు చెప్పారు. గ్రంథాలయంలో అదనంగా మరో 1600 పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. వారోత్సవాల సందర్భంగా 14వ తేదీ నుంచి విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.





పారిశుధ్యాన్ని మెరుగుపరచాలి

ఒంగోలు టౌన్: నగరంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు అధికారులు, సిబ్బందికి సూచించారు. పారిశుధ్య కార్యక్రమాల పర్యవేక్షణలో భాగంగా శనివారం ఇస్లాంపేటలో ఆయన పర్యటించారు. రోడ్లు, కాలువలను పరిశీలించారు. ఇస్లాంపేటలో కాలువలను ఎందుకు శుభ్రం చేయడం లేదని శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను ప్రశ్నించారు. ప్రధాన కాలువలో పూడికతీత పనులను పరిశీలించిన ఆయన.. శానిటరీ ఇన్‌స్పెక్టర్, మేస్త్రీలకు పలు సూచనలు చేశారు. 8వ డివిజన్‌లో గల ఇందుర్తినగర్‌లో మిషనరీ సహాయంతో జరుగుతున్న ప్రధాన కాలువ పూడికతీత పనులను పరిశీలించారు. పూడికతీత పనులను సకాలంలో చేపట్టకుండా ఆలస్యం చేశారని శానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సౌత్ బైపాస్ రోడ్డు వద్ద గల సమ్మర్ స్టోరేజీ ట్యాంకు-1 వద్ద మున్సిపల్ ఇంజినీరింగ్ సిబ్బంది ద్వారా రోడ్డుకిరువైపులా డంప్ చేసిన వ్యర్థాల తొలగింపు పనులను పరిశీలించి డీఈకి పలు సూచనలు చేశారు. బైపాస్ రోడ్డు డివైడర్లో పెరిగిన పిచ్చి మొక్కలను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని డీఈని ఆదేశించారు. కమిషనర్ వెంట డివిజన్ కార్పొరేటర్ నూర్జహాన్ జాకిర్, డీఈ రఘురాం, డీఈ గణపతి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ స్వచ్ఛ దీపావళి నిర్వహించాలి

ఒంగోలు సెంట్రల్: నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ దీపావళి నిర్వహించారు. జన శిక్షణ సంస్థ డైరెక్టర్ కె.శ్యాంసుశీల్ పాల్గొనగా, శిక్షణ పొందుతున్న మహిళలు పెయింటింగ్, రంగోళి నిర్వహించి ప్రమిదలు వెలిగించారు. ప్రోగ్రాం ఆఫీసర్లు రాజేంద్ర ప్రసాద్, హరికృష్ణంరాజు, మేనేజర్ పి.వెంకటేశ్వరరెడ్డి, ఇన్‌స్పెక్టర్ ఎం.నాగమల్లేశ్వరి, మహేశ్వరి పాల్గొన్నారు.

18న మండల సర్వసభ్య సమావేశం

నాగులుప్పలపాడు: మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 18వ తేదీ ఉదయం 11 గంటలకు స్థానిక కార్యాలయంలో ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జయమణి తెలిపారు. అందరూ సమాచారంతో హాజరుకావాలని కోరారు.

ఘనంగా దీపావళి ముందస్తు వేడుకలు


వేడుకల్లో పాల్గొన్న టీచర్లు

ఒంగోలు: స్థానిక నారాయణ సీవో అండ్ ఒలంపియాడ్ స్కూల్లో దీపావళి ముందస్తు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ సయ్యద్ నాగూర్‌వలి దీపావళి పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఏజీఎం పెద్దిరెడ్డి, ఆర్ఐ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు దీపాలు వెలిగించి బాణసంచా కాల్చారు.

కొత్తపట్నం మండలంలో 42,340 ఓట్లు

కొత్తపట్నం: మండలంలోని 15 పంచాయతీలలో 42,340 ఓట్లు ఉన్నట్లు తహసీల్దార్ బీవీ రమణారావు తెలిపారు. మండలంలో 53 పోలింగ్ బూత్‌లకుగానూ పురుషుల ఓట్లు 20,826, మహిళల ఓట్లు 21,514 ఉన్నాయన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ కొత్తగా ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రతి ఆదివారం పోలింగ్ బూత్‌లో బీఎల్‌వోలు కొత్త ఓట్ల నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాజకీయ నాయకులు కూడా కొత్త ఓట్ల నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

వలంటీర్ల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

నాగులుప్పలపాడు: మండల పరిధిలోని వివిధ గ్రామ సచివాలయాల్లో ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టుల్లో నియామకాలకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీవో జయమణి తెలిపారు. కనపర్తి-1 సచివాలయం పరిధిలో 1, బీ నిడమానూరు సచివాలయం పరిధిలో 1, ఉప్పుగుండూరు సచివాలయం పరిధిలో 1 ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. దరఖాస్తులను ఈ నెల 15 నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో పూర్తి చేయాలని చెప్పారు. అనంతరం ఈ నెల 22న మౌఖిక పరీక్ష నిర్వహించి ఎంపికైన అభ్యర్థులను విధుల్లోకి తీసుకోనున్నట్లు తెలిపారు.





ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ నిరసన

